# నరమేధాలూ నియోగాలూ

## మహాభారతం పరిశీలన

బి. విజయభారతి



| | | |
|---|---|---|
| ధర | : | రూ. 250/- |
| ప్రథమ ముద్రణ | : | ఆగస్ట్ 2019 |
| ప్రతులకు, వివరాలకు | : | హైదరాబాద్ బుక్ ట్రస్ట్,<br>ప్లాట్ నెం. 85, బాలాజీ నగర్,<br>గుడిమల్కాపూర్, హైదరాబాద్ - 500 006.<br>ఫోన్ : 23521849<br>www.hyderabadbooktrust.blogspot.com |
| ముద్రణ | : | అనుపమ ప్రింటర్స్, గ్రీన్ వ్యూ, 126 శాంతినగర్,<br>హైదరాబాద్ - 28 ఫోన్ : 23391364, 23304194<br>Email: anupamaprinters@yahoo.co.in |

# విషయ సూచిక

**ముందుమాట** **5**

**ఉపోద్ఘాతం** **11**

మెహర్‌ఘర్ నాగరికత 13; సింధు నాగరికత 14; జంబూద్వీపం 17; భరత వర్షము 18; జలప్రళయాలు 19; అసుర సంస్కృతి 21; రుగ్వేద సూక్తాలు 24; వృత్రగీత 25; రుగ్వేద సూక్తాలలోని భాష 29; ప్రాకృత భాషలు 29; బృహత్కథ 32; శ్రమణ సంస్కృతి 36

**మహాభారత రచనా కాలం** **43**

కురుక్షేత్రం48; మహాభారత పర్వాలు 53; శమంత పంచకం 54; సరమ ప్రశ్న 55; పురోహిత వ్యవస్థ 56; ఉద్దాలక అరుణి 57; ఉదంకుడు 59; పౌలోమ పర్వం 65; రురుడు 68; బ్రాహ్మణ ప్రశంస 68; కద్రువశాపం 70; గరుడుడు 72; నిషాదులు 73; వర్ణాంతర సంబధాలు 73; వాలఖిల్యులు 74; జరత్కారువు 76; పరీక్షిత్తుకుశాపం 77; ఏక విప్రసంబోధన 79; సర్పయాగం 79

**కురు పాండవుల కథ** **81**

వసురాజు – వర్ణధర్మం 81; ఇంద్రుడు 84; గిరిక 84; మత్స్యగంధి 86; బ్రాహ్మణ వీర్యంతో క్షత్రియ వీరుల జననం 86; భూభారం 87; దేవదానవుల ఉత్పత్తి క్రమం 87; భృగువులు – వృత్తి కులాలు 88; బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రాదుల జననం 89; శూద్రులు – వేదం 90; పురూరవుడు 91; దేవయాని – మృత సంజీవనీ విద్య– కచుడు 93; బ్రాహ్మణ క్షత్రియ వివాహాలు 94; యయాతి 95; శర్మిష్ఠ 96; దుష్యంతుడు 99; విశ్వామిత్రుడు 99; మేనక 100; మాతంగుని ఔదార్యం 101; స్త్రీల గురువులు 102; శకుంతల 102; పున్నామ నరకం 104; భరత వంశం 105; మహాభిషుడు 106; ప్రతీపుడు 107; శంతనుడు 108; యోజనగంధితో వివాహం 109; చిత్రాంగద విచిత్రవీర్యులు 110; పిండ సంస్కృతి 111; నియోగం 111; క్షత్ర ధర్మం – క్షేత్ర ధర్మం 112; వేదవ్యాసుడు 114; కులం 114; అంబిక 116; అంబాలిక 117; విదురుడు 118; మాండవ్యుడు 118; ధృతరాష్ట్రుని వివాహం 119; బలవంతపు పెళ్ళిళ్ళు 120; పాండురాజు వివాహం 121; కుంతి 121; అగస్త్యుని అభయం 124; సహగమనం 124; అపుత్రస్యగతిర్నాస్తి 125; పుత్రులు 125; వ్యుషితాశ్వుడు 126; శ్వేతకేతువు నిలిపిన ధర్మం 127; లైంగిక సుఖం 127; అస్త్ర విద్యా పరీక్ష 132; కుల వివక్ష 133; గురుదక్షిణ 134; వారణావతం 136; హిడింబాసురుడు 138; ఏకచక్రపురం 139; బ్రాహ్మణ విలాపం 140; భార్యధర్మాలు 141; క్షత్రియ ధర్మం 143; బక వధ 144; ద్రుపదుని యజ్ఞం 145; ద్రౌపది పూర్వజన్మ 148; చిత్రరథుడు 148; యశోధనం 150; పురోహితుడు 152; తపతి–సంవరణుడు 152; స్త్రీల అస్వతంత్రత 153; వసిష్ఠ విశ్వామిత్రుల వైరం 154; బ్రాహ్మణ బలం 155; మ్లేచ్ఛసైన్యం 156; కల్మాషపాదుడు 157; మాంసభోజనం; 157; అదృశ్యంతి 158;

బ్రాహ్మణ వీర్యం 159; అశ్మకుడు 160; కృతవీర్యుడు 160; ఔర్యుడు 161; కోపాగ్ని 162; రాక్షసమేధం 163; బ్రాహ్మణి శాపం 165; ధౌమ్యుడు 165; ద్రౌపది స్వయంవరం 166; కర్ణుడు 168; బ్రాహ్మణుల అభయం 170; కులహీనత 173; మీరు ఏముట్లు 174; ధర్మసూక్ష్మం 175; బహుభర్తృత్వం 175; పంచేంద్రోపాఖ్యానం 176; కృష్ణ వివాహం 180; కౌరవుల ఆలోచనలు 184; కీర్తి 186; అంబువీచి 187; హస్తినకు ఆహ్వానం 189; ఇంద్రప్రస్థం 189; సుందోపసుందులు 190; గోధనం 191; ఉలూపి 193; చిత్రాంగద 195; సుభద్ర 198; ఖాండవ వనం 204; శ్వేతకి 205; జాతి ద్వేషం 208; ఖాండవ దహనం 210; మయుడు 214; మందపాలుని కథ 214; పితృరుణం–కులం 216; సవతి 220; సభాపర్వం 223; అరణ్యపర్వం 224; విరాటపర్వం 226; ఉద్యోగ పర్వం 226; భీష్మ, ద్రోణ, కర్ణ, శల్య పర్వాలు 227; సౌప్తిక పర్వం 228; స్త్రీ పర్వం 228; శాంతిపర్వం 228; అనుశాసని పర్వం 229; అశ్వమేధ పర్వం 229; ఆశ్రమవాస పర్వం 230; మౌసల పర్వం 230; మహాప్రస్థాన పర్వం 230; స్వర్గారోహణ పర్వం 231

**మహాభారతంలోని విశేషాంశాలు** 232

అంబ 232; అంబిక,అంబాలిక 242; అగస్త్యుడు 245; అగ్రవర్ణాల అజెండా 246; అణిమాండవ్యుడు 248; ఆస్తీకుడు 249; ఇంద్రసేన 253; ఉదంకుడు 254; ఏకలవ్యుడు 259; ఓఘవతి 261; కద్రువ 261; కథాసరిత్సాగరం 263; కర్ణుడు 266; కాకుత్థుడు 272; కామరూపదేశం 274; కావేరి 275; కుంతి 276; కురుక్షేత్రం 280; కృపుడు 281; కృష్ణద్వైపాయనుడు 281; కేదారనాథ్ 284; గాంధారి 285; గాలవుడు 289; గురుదక్షిణలు 290; గోమేధం 291; చార్వాకుడు 294; జండర్ –కులం 297; జమదగ్ని 300; జరత్కారువు 301; జరిత 304; తక్షకుడు 306; తక్షశిల 308; దండనీతి 308; దివోదాసు 310; దీర్ఘతమసుడు 311; దేవశుని – సరమ 313; ద్రోణుడు 316; ద్రౌపది 317; నముచి 322; నరనరాయణులు 324; నరమేధాలు 324; నియోగ వ్యవస్థ 330; నిషాదులు 332; పరశురాముడు 333; పరీక్షిత్తు 336; ప్రమద్వర 338; భరతుడు 339; మదయంతి 341; మమత 342; మయుడు 343; మహాభారత యుద్ధకాలం 344; మాద్రి 345; మిత్రసఖుడు 345; రుద్రుడు 348; వర్ణధర్మాలు 349; వసిష్ఠుడు 352; వసువులు 353; వినత 354; వ్రతానుష్ఠానాలు 355; శరభమూర్తి 360; శుకుడు 361; శుక్రుడు 362; శూద్రుల విద్యలు 362; షోడశ మహాజనపదాలు 363; సత్యవతి 367; సర్పయాగం 370; సుందోపసుందులు 373; సృష్టి 374; స్వయంవరాలు 375; స్త్రీశక్తులు 380; సప్తస్వరాలు 382; హిందూత్వం 383; హిడింబ 385;

**ఆధారగ్రంథాలు – సంక్షిప్త సంజ్ఞలు** **388**

# ఉపోద్ఘాతం

**మ**హా భారతం పంచమవేదంగా భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే రచనగా ప్రసిద్ధమైనది. దీనిలోని అంశాలు, ఉపదేశాలు, ఇప్పటికీ ప్రామాణికమైనవిగా హిందువులు భావిస్తూ ఉన్నారు. రామాయణ, మహాభారతాలలోని ఇతివృత్తాలు సంస్కృత భాషలో గ్రంథస్థం అయ్యే కంటె ముందుగానే ప్రజల భాషలలో మౌఖికంగా ప్రచారమయ్యాయి. ఆయా సంఘటనలు జరిగిన కాలానికీ అవి గ్రంథ రూపంలో వచ్చిన కాలానికీ మధ్య చాలా అంతరం ఉన్నది. రామాయణ, మహాభారతాలనూ వేద సూక్తాలనూ హిందూ పురాణాలనూ పరిశీలించిన వారికి ఆయా కాలాలలోని ధార్మిక సామాజిక పరిస్థితులలోని అంతరాలు ఆశ్చర్యాన్నీ, ఆవేదననూ కలిగిస్తాయి. సామాజిక రాజకీయ అణచివేతలూ, జాతుల వైరుధ్యాలూ ఎంత ప్రాచీనమైనవో ఎంత బలంగా వేళ్లూనుకుని ఉన్నాయో తెలుసుకున్న మహాత్మా జోతిరావ్ ఫూలే (1827–1890), డా.బి. ఆర్. అంబేడ్కర్ (1891–1956) గారలు సామాజిక చారిత్రక విశ్లేషణలతో ఆధునిక భారతదేశంలో నెలకొన్న ధార్మిక అసమానతల అనౌచిత్యాన్ని స్పష్టం చేస్తూ ప్రజల మధ్య సామరస్యానికి కృషి చేశారు. ఆయినప్పటికీ జాతుల మధ్య అసమానతలు ఎక్కువవుతూనే ఉన్నాయి. కవులూ సాహిత్యవేత్తలూ తత్త్వవేత్తలూ తమ విశ్లేషణలతో మానవ సృష్టి పరిణామక్రమాన్నీ మానవుని ప్రగతి కాముకతనూ ఎప్పటికప్పుడు వివరిస్తూనే వచ్చారు. అయినప్పటికీ ఎప్పటికప్పుడు ఈ విషయాలను చర్చించుకోవటం అవసరమౌతూనే ఉంది.

మహాభారతంలోని భిన్న జాతుల కథల గురించి చెప్పుకునే ముందు వాటి నేపథ్యాన్ని గమనించవలసిన అవసరం ఉంది. అన్నీ వేదాలలో ఉన్నాయిట – అనుకునే మాటలో కొంత నిజం లేకపోలేదు. వేద సూక్తాలలోని మునుల పేర్లు – దేవగణాలలోని కొందరి పేర్లు, నదులపేర్లు మహాభారతంలోనూ వినిపిస్తున్నాయి. ఆర్యులు క్రీ.పూ. 1500–1100 మధ్యకాలంలో ఇండియాలో ప్రవేశించారనీ వైదిక వాఙ్మయం క్రీ.పూ. 1500 – క్రీ.పూ. 600 మధ్యకాలంలో వచ్చిందనీ కొందరి అభిప్రాయం. ఋగ్వేద సూక్తాలలో మునులు ఇంద్రుడినీ, అగ్నినీ, అశ్వినులనూ ఉద్దేశించి చేసిన ప్రార్థనలున్నాయి. ఆ ప్రార్థనలలో గత కాలపు జ్ఞాపకాలున్నాయి. అంతకుముందు ఇంద్రుడు ఏయే ఘనకార్యాలు చేశాడో – ఎవరెవరిని చంపి తమను రక్షించాడో – తమకు నీటివసతి కలిగించాడో – తమ ప్రాంతాలకు నదులను ప్రవహింప చేశాడో అవన్నీ చెబుతూ ఇంద్రుడిని పొగడుతూ ఇకముందు కూడా అలాగే తమను కాపాడవలసిందిగా వారు కోరారు. ఆ జ్ఞాపకాలు

హరప్పా (సింధు లోయ) నాగరికతల కంటె పూర్వపువే కావచ్చును. ఆ నాగరికతలను ప్రత్యక్షంగా చూడకపోయినా పరంపరగా వినవచ్చే గాథల ఆధారంగా చెప్పినవి కావచ్చును. వేద సూక్తాలలోని విషయాలు సింధులోయ నాగరకతకు సమీప గత చరిత్ర గాథలు. ఆ వేదసూక్తాలలోని కొన్ని అంశాలు మహా భారతానికి ఇతివృత్తాలు అయ్యాయి. ఆ ఇతి వృత్తాలను విశ్లేషించుకోవటం ద్వారా ప్రాచీన సమాజాలను అర్థం చేసుకోవటం సాధ్యపడగలదు.

చరిత్ర ప్రకారం ప్రపంచ నాగరికతలలో తొలి వ్యవసాయ సమాజాలు మూడు : 1. ఈజిప్టు (క్రీ.పూ. 7,000 – క్రీ.పూ. 3000), 2. సుమేరు (క్రీ.పూ. 5,500–క్రీ.పూ. 3100) 3. సింధు (క్రీ.పూ. 3000–1500) తుంగభద్ర లోయ సంస్కృతిని క్రీ.పూ. 3000–2000 కూడా వీటికి జతపరచాలి. సుమేరుల వారసులలో అగదులు, అసురులు ఉన్నారు. వీరి భాషలు దక్షిణాపథంలోనూ, దండకారణ్య ప్రాంతాలలోనూ వ్యవహారంలో ఉన్నాయి. ఆ భాషలలో పైశాచి ఒకటి. గుణాఢ్యుని బృహత్కథ పైశాచి భాషలోనే రాయబడింది. అప్పటి ఆరట్ట భాష కన్నడానికీ, ఈలం భాష తమిళానికీ, పైశాచి తెలుగుకూ మూలంగా ఉండి ఉండే అవకాశాలున్నాయంటున్నారు భాషావేత్తలు. దండకారణ్య ప్రాంతాలలోని ప్రజలను నాగులుగా రాక్షసులుగా వ్యవహరించిన దశ ఒకటి ఉన్నది. వారి భాషలలో పైశాచి, ప్రాకృతమూ ఉన్నాయి. అవి అప్పటికి ప్రామాణికమైనవే. కాని సంస్కృత భాష రూపొందాక వాటిని ద్వితీయ శ్రేణిలోకి నెట్టేశారు. స్థానిక భాషలను అవి తాము రూపొందించిన ప్రమాణాలతో లేవని అంటూ అపభ్రంశ భాషలుగా వర్గీకరించారు. ఆభీరుల భాష అపభ్రంశం అన్నారు. ఆభీరులంటే సామాజిక స్థాయిలో దిగువ వర్గాల ప్రజలు. పశువుల కాపర్లు, వృత్తి కులాలవారు, సేవక వృత్తులలోని వారూను. (ఇప్పటి బహుజన వర్గాల ప్రజలు). వారిభాషలను పండితులు అపభ్రంశ భాషలుగా నిర్ధారించి నిరసించారు. (చూ. కథా సరిత్సాగరం). ఈ విధమైన వర్గీకరణలవల్ల కొన్ని సమాజాల సారస్వతం మరుగున పడిపోయింది.

సింధులోయ తెగలనుండే దేవగణాలు, గంధర్వులు, పితరులు, అసురులు, రాక్షసులు అనే అయిదు గణాలు ఏర్పడ్డాయని నిరుక్త రచయిత యాస్కుడు చెప్పాడు. ఋగ్వేద సూక్తాలలో తరచుగా ప్రస్తావనకు వచ్చే దస్యులు, దాసులు అసుర గణాల కోవలోకి వస్తారు. పురాణాలు తరచుగా ప్రస్తావించే సురగరుడ ఖచర విద్యాధర కిన్నర యక్ష సిద్ధ గణాలు గౌరవార్హమైనవిగా భావించబడేవి. వీరిలో యక్షులు ఒక్కోసారి అసురగణాలలో చేరి ఉన్నట్లు పురాణాలలోని సురాసుర యుద్ధ కథలలో కనబడుతుంది. భారతదేశపు పౌరాణిక గాథలలో ఉండే 'ఎలిగరీ' ప్రపంచ సాహిత్యంలో ఎక్కడా ఉండదంటారు

# మహాభారత రచనా కాలం

మహాభారతం ఇతిహాసంగా సంస్కృతంలో వెలువడటానికి మూడు, నాలుగు వందల సంవత్సరాల కాలం పట్టింది.

మహాభారత రచన క్రీ.పూ. 200 నుంచి క్రీ.శ. 300 వరకూ సాగిందంటున్నారు[1], క్రీ.పూ. 400 నుండి క్రీ.శ. 400 వరకు సాగిందని సుక్తాంకర్ అభిప్రాయపడ్డారు. క్రీ.శ. 100 నాటికే భారత రచన పూర్తి అయిందనీ ఆ తర్వాత మార్పులు చేర్పులు జరుగుతూ వచ్చాయని కొందరి వాదం.

మహాభారత రచనాకాలం గురించిన భిన్నాభిప్రాయాలు ఈ విధంగా ఉన్నాయి.

1. మహాభారతంలోని సంఘటనలు మలివేదకాలం నాటివి. అవి క్రీ.పూ. 1000 సంవత్సరాల ముందటివే.
2. మహా భారత యుద్ధ కాలం క్రీ.పూ. 3100. అందువల్ల భారత రచన ఆ తర్వాతనే జరిగింది.
3. గృహ్య సూత్రాలు రామాయణ, మహాభారతాలను పేర్కొన్నాయి. (అది క్రీ.పూ. 400 కాలం)
4. భాసుని నాటకాలు 1. దూతవాక్యం, 2. కర్ణభారం 3. ఊరు భంగం వంటి వాటిలోని ఇతివృత్తాలు మహాభారత కథాంశాలే. భాసుని కాలం క్రీ.పూ. 450.
5. పాణిని మహాభారతంలోని పాత్రల పేర్ల వ్యుత్పత్తులు చెప్పాడు. పాణినికాలం క్రీ.పూ. 5వ శతాబ్దం అనీ క్రీ.పూ. ఆరు అనీ ఎనిమిది అనీ భిన్నాభిప్రాయాలున్నాయి.
6. పతంజలి మహాభారత యుద్ధం గురించి చెప్పాడు.
7. భారతం శాంతి పర్వంలో విష్ణువు దశావతారాల గురించిన ప్రస్తావనలో బుద్ధావతారం లేదు. కాబట్టి ఇది బుద్ధుని (క్రీ.పూ. 563 – 483) కంటే ముందే రచింపబడింది.
8. పాండ్య దేశానికి వచ్చిన ఒక గ్రీకు యాత్రికుని ప్రకారం క్రీ.శ. 50 నాటికి భారతంలో లక్ష శ్లోకాలున్నాయి.
9. అశ్వఘోషుని కాలానికి (క్రీ.శ. 78) భారతంలో లక్ష శ్లోకాలున్నాయి.
10. గుప్తుల కాలానికి (క్రీ.శ. 442) లక్ష (శతసహస్ర) శ్లోకాలున్నాయి.

---

1. Ancient Indian Literature కేంద్ర సాహిత్య అకాడమీ ప్రచురణ (2000)

'జయ' పేరిట మొదలుపెట్టిన ఇతిహాసాన్ని అయిదారుసార్లు వివిధ దశలలో తిరగరాశారు. వ్యాసుడు భారతాన్ని మొదట అయిదుగురు శిష్యులకు వినిపించి దానిని ప్రచారం చేయవలసిందిగా చెప్పాడు. అప్పుడు అందులో 8,800 శ్లోకాలున్నాయి. ఆ శిష్యులలో ఒకడైన వైశంపాయనుడు దీనిని సర్పయాగ సందర్భంలో జనమేజయునికి వినిపించాడు. దానిని తిరగరాసిన దశలో అది 24,000 శ్లోకాల కూర్పుగా తయాయింది. వైశంపాయనుడు జనమేజయునికి వినిపించిన కథలో అప్పటి సమకాలిక అంశాలూ చేరాయి. జనమేజయుడు ఎన్నో విషయాల గురించి వైశంపాయనుని అడగటమూ ఆయన సమాధానాలు చెప్పటమూ జరిగింది. అవన్నీ భారత కథనంలో చేరిపోయాయి. రాజుల కర్తవ్యాల గురించీ ధర్మాధర్మాల నిర్ధారణల గురించీ జరిగిన చర్చల సందర్భంలోనూ విషయ విస్తృతి జరిగి ఉండవచ్చును. అనంతరకాలంలో వైశంపాయనుని కథనాన్ని సౌతి (సూత మహాముని) గ్రంథస్థం చేశాడు. ఆ దశలో దీనిని 18 పర్వాలుగా చేసి మహా భారతంగా ప్రసిద్ధం చేశారు.

శౌనకుడు నైమిశారణ్యంలో పన్నెండేళ్ళు సత్రయాగం చేసినప్పుడు లోమహర్షణుని కొడుకైన సౌతి ఈ కథను అక్కడి మునులకు పూర్తిగా వినిపించాడు. ఆ సందర్భంలో వారి మధ్య జరిగిన చర్చలూ ఈ భారతంలో చేరిపోయాయి. 'భారతం' అనే పదంలోని శబ్దాలకూ విశిష్టత ఆపాదించారు.

1. భా = జీవకాంతి. రతం అంటే మాటిమాటికి పుట్టే గిట్టే క్రీడ. జీవులు నిరంతరం పుడుతూ చస్తూ ఉండటాన్ని భారతంలో చూడవచ్చు. పూర్వకల్పంలోనివారే మళ్ళీ మళ్ళీ పుడుతూ ఉంటారన్న సంగతీ, దేవగణాల అంశలతో పాండవులూ, అసుర గణాల అంశలతో కౌరవులూ పుట్టారన్న సంగతీ భారతంలో స్పష్టంగా ఉంది.

2. అనంతమైన విశ్వకాంతి నుంచి వచ్చిన జీవకాంతిగా క్రియారూప పరిణామకాంతిగా అధ్యాత్మవాదులు భారతాన్ని చూశారు. ఇదంతా భావాత్మకమే. దానికి అనుగుణంగా భౌతిక శక్తులకు రూపం ఇవ్వటం జరిగింది.

భావ జగత్తుకూ భౌతిక జగత్తుకూ ఉన్న అంతరాలను గుర్తించినా భావనాత్మక వర్ణనలకే ప్రాధాన్యం ఇస్తూ ఒక మిథ్యా ప్రపంచాన్ని సృష్టించి సమాజం ముందు ఉంచటం వైదిక మత గ్రంథాలలో కనిపిస్తుంది. అందుకు నిదర్శనాలు భారతంలోనూ ఉన్నాయి.

భారత రచనా కాలం నాటికి శ్రమణ సంస్కృతి దేశంలో వ్యాపించి ఉంది. జైన బౌద్ధాల బోధనలను కూడా వైదిక సమాజం పరిగణనలోకి తీసుకోవలసి వచ్చింది. తదనుగుణంగా జ్ఞాన ప్రధానమైన చర్చలను భారతంలో పొందుపరచారు. 'జ్ఞానమే

# కురుపాండవుల కథ

ఒకనాడు వ్యాస భట్టారకుడు వస్తే అతనిని కురుపాండవుల గురించి చెప్పవలసిందిగా జనమేజయుడు కోరాడు. "వారి భాగాలు వారికి విభజించి ఇచ్చిన తర్వాత కూడా పాండురాజు కొడుకులూ ధృతరాష్ట్రుని కొడుకులూ ఎందుకు కలహించారు? మీరు వారిని ఎందుకు అడ్డుకోలేక పోయారు? ఆ విషయాన్ని తెలుసుకోవాలని ఉంది. చెప్పండి" అని అడిగాడు. ఆ కథంతా జనమేజయునికి చెప్పటానికి వ్యాసుడు వైశంపాయనుడిని నియోగించాడు.

తెలుగు భారతంలో ఆదిపర్వం మూడో అశ్వాసం నుండి ఈ కథ మొదలవుతున్నది. ముందుగా భారత మహిమ చెప్పారు. భారతంలో అప్పటికి శతసహస్ర శ్లోకాలున్నాయట. భరతకుల ముఖ్యుల వంశ చరిత్ర కాబట్టి 'శ్రీ మహాభారతం' అనబడిందన్నారు. కౌరవ పాండవుల మధ్య విభేదాలు కలగటం సంగ్రహంగా చెబుతూ మొదట మహాభారతకర్త అయిన వేదవ్యాసుని గురించి చెబుతాను అంటూ 'వసురాజు కథ' మొదలుపెట్టారు. (ఆది. 3–22–)వసురాజే ఉపరిచర వసువు. ఉపరిచర వసువు వృత్తాంతంతో భారతకథ ఆరంభమవుతున్నది. శ్రీ మహా భారత కర్త అయిన శ్రీ వేదవ్యాసుని కథ దీనిలోని భాగమే– (చూ. కృష్ణద్వైపాయనుడు).

## వసురాజు - వర్ణధర్మం

మహాభారత కథ వర్ణధర్మ ప్రచారం కోసం రాయబడిన, చెప్పబడిన కథ. ఈ కథ "ధర్మార్థ కామ మోక్షాలకు నెలవు", అని చెప్పారు. అవన్నీ ఎలా ఉన్నా వర్ణధర్మ ప్రచారానికి నెలవు (స్థానం) అని తప్పక అంగీకరించవలసిందే. కురుపాండవుల మూలపురుషుడైన ఉపరిచర వసు మహారాజు చేదిదేశపు రాజు. ఇతని దగ్గరకు ఇంద్రుడు స్వయంగా వచ్చి మైత్రి కోరుకున్నాడు. ఇంద్రుడు దేవగణాలరాజు. దేవగణాలు తమను తాము గొప్పగా చెప్పుకునేవారు. వారిని దేవతలుగా హిందూ ధార్మిక గ్రంథాలు పేర్కొంటున్నాయి. దేవతలు అంటే Gods. కాని వీరు Gods కాదు, ఒక గణం – మానవులలోని ఒక సముదాయం – ఒక జాతి. ఈ జాతి వారిని దేవతలుగా పరిగణించటం అనేది గొప్ప తప్పిదం. ఆ తప్పిదాన్ని హిందువులు ఎప్పటికీ సవరించుకోలేకపోతున్నారు.

ఇద్దరు రాజుల మధ్య మైత్రి ఉండటం శుభసూచకమే. వారు పరస్పరం సహాయం చేసుకుంటూ ఉంటే ఇతర రాజుల భయం ఉండదు. రాజ్యంలోని ప్రజలూ క్షేమంగా ఉంటారు. వసురాజు బలమైన వాడు. అయినా అత్యాశకుపోకుండా తన రాజ్యాన్ని తాను

రక్షించుకుంటూ ఉండే స్వభావం గలవాడు. ఒకనాడు వేట కోసం అడవులకు వెళ్ళి అక్కడ ఒక ఆశ్రమం చూసి అక్కడ తపస్సు చేస్తూ ఉండిపోయాడు. వర్ణధర్మాలను తన రాజ్యంలో అతి పటిష్ఠంగా పాటింపచేస్తూ ఉండటం వల్ల అతడు లేకపోయినా రాజ్యంలో సంక్షోభం రాలేదు. అని భారతం చెబుతున్నది.

ఇండియాలో వర్ణధర్మానుష్ఠానాల చరిత్రను చెప్పటం అంత సులువుకాదు. విదేశీ జాతులు ఇండియాలో ప్రవేశించి స్థిరపడిన తర్వాత స్థానికులపై ఆధిపత్యాన్ని స్థిరపరచుకోవాలని సంకల్పించిన క్రమంలో – ప్రకృతి సంపదను వశపరచుకునే క్రమంలో వేద రుక్కుల కాలాన్ని తొలి మలి వేద యుగాలుగా చెబుతున్నారు. పాత స్తోత్రాలకు బదులుగా కొత్త స్తోత్రాలు ప్రకృతి దేవతలకు సమర్పిస్తున్న సంగతి వేదరుక్కులలో ఉంది. ఆ క్రమంలో కొంత సామాజికమైన మార్పు వచ్చి ఉంటుంది. వర్ణ ధర్మాలకు బీజాలు అప్పుడే పడ్డాయేమో. క్రీ.పూ. అయిదవ శతాబ్దం ముందు నుండే పరలోకం గురించీ ఆత్మ గురించీ ఆలోచనలతో జైన బౌద్ధాలు ముందుకు వచ్చాయనీ భక్తి, జ్ఞానం, మరణానంతర స్థితి – వంటివాని గురించి చర్చలు సాగాయనీ సారస్వతం చెబుతున్నది. సామాజిక అసమానతలేగాక సామాజిక పీడన, వృత్తుల విభజన నీచంగా పరిగణించబడే పనులు కొన్ని కులాల* చేతనే చేయించటం వంటి వ్యవస్థ ఏర్పడింది. ఈ వ్యవస్థలో మార్పు తేవాలనుకున్నవారు సాధించినది గుమ్మడికాయలో గోధుమగింజంత.

అనేక సామాజిక చారిత్రక ఆర్థిక కారణాలు కొన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం అందకుండా, మానవ ప్రతిపత్తి లభించకుండా చేశాయి. ఆ క్రమంలోనిదే వర్ణధర్మం. రామాయణమూ మహాభారతమూ వర్ణధర్మ వ్యవస్థను పటిష్ఠపరచి విష్ణువును పరమ పురుషునిగా ప్రతిష్ఠించే దిశలో రచించబడినాయి.

సమాజంలో ప్రజలను వృత్తులను బట్టి వర్గాలనుబట్టి విభజించనక్కరలేకుండానే పాలన సాగించవచ్చు. కాని కొందరిని తమవైపు తిప్పుకోవటానికి వారికి విశేషాధికారాలు ఇవ్వవలసి వస్తుంది. అలా ఇవ్వటానికి తిరుగులేని కారణాలు చూపవలసి వస్తుంది. పునర్జన్మ సిద్ధాంతమూ కర్మ సిద్ధాంతమూ అనేవి ఈ క్రమంలో పాలకులూ వారి ఆశ్రిత

* మెగస్తనీసు (క్రీ.పూ. 305 ప్రాంతం) కాలానికి భారత సమాజంలో వృత్తులను బట్టి ఏడు రకాల విభజనలున్నాయి. మహాభారత కాలపు సమాజంలో ఈ విభజన అంత కఠినంగా లేదు. కులాలు అయిదు వేల సంవత్సరాలనాటివని కొందరూ, రెండువేల యేళ్ళ నాటివని కొందరూ చెబుతూ ఉంటారు. ఈ వ్యవస్థను పునాదులనుంచీ పడగొట్టి కొత్త సమాజాన్ని నిర్మించాలనే ప్రయత్నాలూ ఆలోచనలూ అసంపూర్తిగానే ఉండిపోతున్నాయి. కాగా వర్ణధర్మాలను బలోపేతం చేయాలనే ప్రయత్నాలూ జరుగుతున్నాయి.

# మహాభారతంలోని విశేషాంశాలు

ఇంతవరకు చేసిన మహాభారత పరిశీలన ఆదిపర్వానికే పరిమితమై ఉన్న కారణంగా ఆ కథాంశాలకు ఒక సమగ్రతను ఇవ్వటం కోసం అదనపు సమాచారాన్ని ఈ విభాగంలో ఇవ్వటం అవసరమైంది.

మహాభారతం లోని అంశాలు అర్థం చేసుకునే కొద్దీ విశేషార్థాలను స్ఫురింప చేస్తుంటాయి. తాము ప్రతిపాదించదలచుకున్న అంశాలకు సామాజిక సమ్మతిని ఎంత ప్రయత్నంతో వారు సాధించారో గమనిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ఇక్కడ అన్నింటినీ ప్రస్తావించుకోవటం సాధ్యం కాదు. వర్ణ, లింగ వివక్షకు సంబంధించిన సందర్భాలనే ముఖ్యంగా ఇక్కడ ప్రస్తావించటం జరిగింది

పూర్వ వాఙ్మయంలోని కథలలో అద్భుతమైన కల్పనా చాతుర్యం కనిపిస్తుంది. భౌతిక దృష్టికి గోచరించే వాస్తవాల వెనుక అతిలోక శక్తులు ఉన్నట్టు ఊహించుకుంటూ అతీంద్రియమైన భావనా బలంతో వాటిని వర్ణిస్తూ. పాఠకులు ఆస్వాదించేటట్లు చేయటాన్ని అద్భుత వాస్తవికతగా ఒక రచనా శిల్పంగా ప్రపంచ వ్యాప్తంగా పండితులు గుర్తించారు. అల్లా ఉద్దీన్ అద్భుత దీపం లాంటి కథలలోనూ, హిందూ పురాణాలలోనూ, రామాయణ మహాభారతాలలోనూ అలౌకికమైన మానవాతీతమైన ఘట్టాలెన్నో ఉన్నాయి. ఈ మాజికల్ రియలిజం (అద్భుత వాస్తవికత) ప్రశ్నలకు అతీతమైనది. భారతంలోని చాలా ఘట్టాలు అంబకథ, ద్రౌపది పుట్టుక – పంచేంద్రోపాఖ్యానం – స్త్రీలు పురుషులు లింగమార్పిడి చెందటాలు – యవ్వనం ఇచ్చి పుచ్చుకోవటాలూ – పాములకు పక్షులకు మానవ శిశు వులు జన్మించటాలూ – నదులు స్త్రీ రూపాలతో రావటాలూ – ఇలాంటివన్నీ ఒక జాతి రాజకీయ ప్రయోజనాల కోసం కల్పించిన కథలే అనిపిస్తుంది. ఈ గారడీలు కొన్ని శతాబ్దాల పాటు సమాజాన్ని తిరోగమింపచేశాయి. వాటి నుండి వాస్తవాలను గ్రహించే ప్రయత్నాలు జరగాలి.

**అంబ**

అంబను గురించి మహాభారతం ఆది, ఉద్యోగ, భీష్మ, సౌప్తిక పర్వాలలో ఉంది. ఆ కథ సవిస్తరమే అయినా తప్పక పరిశీలించవలసి ఉంటుంది. అంబను అర్థం చేసుకోవడానికి ఆ వివరాలు అవసరం. సాధారణంగా స్త్రీల ప్రవర్తనను నియంత్రించడానికి పురాణ కథలలోని స్త్రీ పాత్రలను తమకు అనుకూలించే విధంగా ఉదాహరిస్తూ వాటిని

ఆదర్శంగా చెబుతుంటారు. నెగెటివ్ లక్షణాలున్న వాటిని, తీవ్ర స్వభావాన్ని సూచించే పాత్రలను మరుగున పడేస్తారు. ఆ విధంగా మరుగున పడేసిన పాత్ర అంబ. స్త్రీ ఆత్మగౌరవానికి ఆమె ప్రతీక. చేసిన ప్రతిజ్ఞ నెరవేర్చుకున్న ధీరురాలు.

శిఖండిగా ఆమె భీష్ముడిని కురుక్షేత్ర యుద్ధంలో తన కరకు బాణాలతో పడగొట్టింది. అంత ధీర చరిత్రనూ పక్కన పడేసి 'శిఖండి' అనే పదంతో ఆమెను మొండితనానికి ప్రతీకగా ప్రచారంలోకి తెచ్చారు. పురాణాలను పురుషులు తమకు అనుకూలంగానే ప్రచారం చేసుకోవటం ఒక కుట్ర. స్త్రీల మనోభావాలను ప్రతిబింబించే పాత్రలను దుష్టపాత్రలుగా ప్రచారం చేయటం ప్రాచీన వాఙ్మయంలో చాలా తరచుగా కనిపిస్తుంది.

పురుషస్వామ్యపు దుర్నీతికి బలయిప్పటికీ పౌరుషంతో ప్రతీకారం తీర్చుకున్న వనితగా అంబ సాహిత్యంలో నిలిచిపోయింది.

అంబ కాశీరాజైన హోత్రవాహనుని పెద్ద కూతురి కుమార్తె. అంబిక, అంబాలిక ఈమె చెల్లెళ్ళు. తండ్రి ఈ ముగ్గురికీ స్వయంవరం ప్రకటించి రాజులనందరినీ పిలిచాడు. అంబ, సాళ్వరాజు అంతకుముందే పరస్పరం ఇష్టపడి ఉన్నారు. అంబ స్వయంవరంలో అతనినే పరించాలనుకుంది. కానీ అనూహ్యంగా భీష్ముడు అక్కడికి వచ్చాడు. వచ్చిన రాజులందరినీ వెళ్ళగొట్టి ఆ ముగ్గురినీ తీసుకుపోయాడు. తన తమ్ముళ్ళకు వారిని ఇచ్చి పెళ్ళి చేయాలని ఆయన ఉద్దేశం. ఆడపిల్లల ఇష్టాయిష్టాలను బట్టి జరగవలసిన స్వయంవరాలు ఈ విధమైన దౌర్జన్యాలవల్ల విఫలమవుతూ ఉండడం సామాజిక అవ్యవస్థతకు చిహ్నం. అంబ తన అభీష్టాన్ని భీష్మునికి చెప్పింది. భీష్ముడు ఆమెను గౌరవంగా సాళ్వుని దగ్గరకు పంపేశాడు. అంతవరకు బాగానే ఉంది. అయితే సాళ్వుడు ఆమెను స్వీకరించలేదు. ఆమె చూస్తుండగా తాను భీష్ముని చేతిలో ఓడిపోయాడు గనుక అతడు న్యూనతా భావానికి లోనయ్యాడు. అయినా, "భీష్ముడు నిన్ను తీసుకుపోవటం వల్ల నీ కన్యాత్వం దూషితమయింది" అంటూ నింద అంబపైనే మోపి ఆమెను నిరాకరించాడు.

అంబను సాళ్వుని దగ్గరకు పంపినప్పుడు వృద్ధాంగనలను తోడుగా ఇచ్చి పంపే మర్యాదను భీష్ముడు పాటించాడు. పరస్పరం ఇష్టపడినప్పుడు అంబను సాళ్వునికి ఇచ్చి వివాహం చేయవలసి ఉండగా ఆమెకు స్వయంవరాలంకారం చేసి కూర్చోబెట్టడం ఆమె తండ్రి చేసిన తప్పు. భీష్ముడు తెలియక తీసుకువెళ్ళినా వెంటనే ఆమెను తిరిగి పంపేశాడు. ఇక్కడ కన్యాత్వం పోవడం అనేది జరగలేదు. అంబ ఈ విషయాలన్నీ సాళ్వునికి చెప్పింది. తనను స్వీకరించవలసిందిగా దీనంగా వేడుకుంది. సాళ్వునిది పురుషాహంకారం. "ఇక్కడి నుండి త్వరగా వెళ్ళిపో" అంటూ ఆమెను పంపేశాడు. అంబ జీవితం దారుణంగా ఛిద్రమైంది.

## గాంధారి

కురువంశపు కోడళ్ళలో గాంధారిది మూగవేదన. గుణ రూపలావణ్యాలలో– విద్యలలో పేరు పొందిందే అయినా ఆమె జీవితం విషాదాల మయమే అయింది. ఆమె సుబలుని (శకుని) సోదరి; యాదవ రాజకుమారి.

ఈమె గురించి సత్యవతి విన్నది. కురువంశం వర్థిల్లజేయటానికి సత్యవతి చేసిన కృషి వల్లనే ధృతరాష్ట్రుడూ, పాండురాజూ పుట్టారు. “వంశం నిలవాలి. కోడళ్ళు పుత్ర సంతానాన్ని కనాలి. వారు అందమైనవారూ, సౌశీల్యవతులూ అయితేనే మంచి వంశోద్ధారకులు పుడతారు” అనే మూఢ నమ్మకానికి ప్రతీకగా సత్యవతిని చెప్పుకోవాలి. తన మనమళ్ళకోసం ఎక్కడెక్కడ అందమైన, కులీనులైన ఆడపిల్లలున్నారా అని ఆమె కనుక్కొంటూ ఉండేది. రాబోయే కోడళ్ళ గుణగణాలేగాని తమ పిల్లల సుగుణాలు తల్లులు చూసుకోరు.

సత్యవతికి సుబలుని సోదరి గురించి తెలిసింది. ఆమె తమ స్థాయికి తగినది అని నిర్ణయించేసింది. అప్పట్లో యాదవులను క్షత్రియులుగానే పరిగణించారు.

అప్పటికే భీష్ముడు బ్రాహ్మణుల వల్ల దేశంలోని వధువుల సమాచారం అంతా సేకరించాడు. గాంధారి వందమంది పుత్రులు కలిగేలాగ శివుని నుండి వరం పొందిందనీ విన్నాడు. కురువంశం విస్తరించటానికి ఇంతకంటె ఏం కావాలి? మనపిల్లవాడు ఎలాంటి వాడు అని ఆలోచించకుండా వంశాభివృద్ధిని మాత్రమే చూసిన శ్రేయోభిలాషిగా భీష్ముడు ప్రవర్తించాడు. సుబలుని దగ్గరకు రాయబారులను పంపాడు. గొప్ప వంశం–పేరున్న కుటుంబం నుంచి సంబంధం వెతుక్కుంటూ వచ్చింది అని వారు సంబర పడ్డారు. ధృతరాష్ట్రుడు గుడ్డివాడని తెలిసి సుబలుడు కొంచెం సంకోచించాడు. అయినా కురువంశం– స్వచ్ఛమైన రక్తం – అంటూ ధర్మాచార పరాయణి అయిన గాంధారిని అతనికి ఇవ్వటానికి అంగీకరించాడు. ఇలా ఇవ్వటానికి వచ్చిన ఒత్తిడి గురించి భారతం ప్రస్తావించలేదు. అప్పటి సమాజంలో వధువుల ఇష్టాయిష్టాల ఆలోచనలే లేవు. వారు సంతానాన్ని కని ఇచ్చే పరికరాలు – ఆనందాన్ని, లైంగిక సుఖాన్ని ఇచ్చే సాధనాలు – అంతే. వారికి ఆలోచనలు ఆశలు ఉంటాయని ఎవరూ భావించేవారు కాదు. పుత్ర సంతానం కలిగి ఉండటమే స్త్రీకి గర్వకారణం, సౌభాగ్యమూను అని భ్రమింపజేశారు.

తనను ధృతరాష్ట్రునికి ఇస్తున్నారని తెలియగానే గాంధారిలో ఎంత సంచలనం రేగిందో– ఆమె అసహనంతో తన కళ్ళకు గంతలు కట్టుకుంది. అది నిరసనగానే కావచ్చు. ఆచర్యను పతివ్రతా లక్షణంగా లోకం శ్లాఘించింది. భర్త చూడని లోకాన్ని తానెందుకు చూడాలి అనుకుని ఆమె తనదృష్టిని త్యజించిందని అందరూ అన్నారు. భర్తకు

చూపులేనప్పుడు భార్య అతని కంటి చూపుగా ఉండాలనే ఆలోచనను అప్పటి సమాజం హర్షించలేదేమో. భర్తకులేని కళ్ళు ఆమెకు ఎందుకు అనుకున్నారు. చూపు ఉండీ గుడ్డిదిగా ఉండటాన్ని లోకం హర్షించింది.

గాంధారి శివుని నుండి వరం పొందటమే ఆమె దుస్థితికి కారణమైంది. పొందిన వరం వల్ల ఆమెకు ఎప్పుడూ సుఖం లేదు.

గాంధారి చుట్టూ ఉన్న సమాజాన్ని చూడబోతే వారూ ధన వ్యామోహితులే. వంశమూ ప్రతిష్ఠా వారికి ముఖ్యమైనాయి. సుబలుడు స్వయంగా తన చెల్లెల్ని తీసుకునివచ్చి అపరిమితమైన కానుకలతో హస్తినలో ఆమె వివాహం జరిపించాడు. భీష్మాదులు శకునిని సత్కరించారు. (సం.భా.అధ్యా110)

గాంధారి అతిథి మర్యాదలు బాగా చేయించేది. ఒకసారి వ్యాసుడు ఆమె యింట్లో భోజనం చేసి నీకు వందమంది కొడుకులు కలుగుతారని దీవించాడు. గాంధారి గర్భం ధరించి రెండేళ్ళు మోసింది. ఈ లోపల కుంతికి కొడుకు కలిగాడని తెలియగానే బాధతో గర్భాన్ని రాతితో కొట్టుకుంది. గర్భస్రావం అయింది. అది గట్టిగా ఇనుప బంతిలాగా ఉన్నదట. దానిని ఎక్కడైనా పడెయ్యాలనుకుంది. వ్యాసుడు అక్కడికి వచ్చి తనమాట జరిగి తీరుతుందన్నాడు. ఆ ముద్దను నూరు ఖండాలుగా ఒక్కొక్కటి బొటనవేలంత ముక్కగా చేస్తూ లెక్కపెడుతూ పరిచారికలకు అందిస్తూ ఉంటే వారు నేతికుండలలో పెడుతూ ఉన్నారు. ఆ సమయంలో ఒక కూతురు ఉంటే బాగుండునని గాంధారికి అనిపించింది. దౌహిత్రుని (కూతురి కొడుకు) వల్ల కలిగే పుణ్యలోకాలు కూడా ధృతరాష్ట్రునికి సంక్రమిస్తాయి కదా అని ఆమె ఆలోచించిందట. స్త్రీలు తమ పుణ్యలోకాల గురించీ, తమ తిండి గురించీ, తమ గురించీ ఆలోచించరు. (ఆలోచించకూడదు.) భర్తల గురించే ఆలోచిస్తారు. పిండాన్ని కుండలలో పెట్టిస్తున్న వ్యాసునికీ ఆడపిల్ల గురించిన ఆలోచన వచ్చింది. మరోకుండ తెప్పించి నూట ఒకటో ఖండాన్ని అందులో పెట్టించాడు. ఆ కుండలు మూత వేసి చల్లటినీళ్ళు చల్లుతూ రెండేళ్ళు కాపాడాకనే తెరవాలన్నాడు. మొదటి దానిలోంచి దుర్యోధనుడు వచ్చాడు. ఆ తర్వాత రోజుకు ఒకరుగా ఇతర కుమారులు బయటికి వచ్చారు.

దుర్యోధనుడి లక్షణాలు చూసి అతనివల్ల కులక్షయం జరుగుతుందనీ, దూరంపెట్టాలనీ, చంపేయాలనీ పెద్దలు చెప్పారు. పుత్రవ్యామోహంతో ధృతరాష్ట్రుడు ఆ మాటలు లెక్కచెయ్యలేదు. గాంధారి కొడుకులను నీతిమంతులుగానే పెంచింది. దుర్యోధనునిలోని అసూయను రాజ్యకాంక్షను గమనించి ఎప్పటికప్పుడు మందలిస్తూనే ఉన్నది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Naramedhalu+Niyogalu**

* * *